భగీరథ కోసం ఎదురుచూపు

- పనులు పూర్తయినా అందని నీరు
- తాగునీటికి ప్రజలకు తప్పని తిప్పలు



ఇది పట్టణంలోని టీచర్స్‌కాలనీలో ఉన్న ఓ ఇంట్లో మిషన్ భగీరథ పథకం కింద బిగించిన నల్లా. ఏడాదిన్నర క్రితం దీనిని అమర్చినా.. ఇంతవరకు దాని ద్వారా నీటిని సరఫరా చేయడం లేదు. ఇలా ఈ ఒక్క ఇంట్లోనే కాదు.. వందలాది ఇళ్లలో ఇదే పరిస్థితి. కేవలం నల్లాలు బిగించి అధికారులు చేతులు దులుపుకున్నారు. దీంతో తాగునీటి కోసం చాలాచోట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు.

మెట్‌పల్లి: మెట్‌పల్లి మున్సిపాలిటీలో పలు కాలనీలకు ఇంకా మిషన్ భగీరథ నీరు అందడం లేదు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. దీని కింద పట్టణానికి సుమారు రూ.40కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులతో పైపులైన్, వాటర్ ట్యాంకులను నిర్మించడంతోపాటు నల్లా కనెక్షన్లు ఇచ్చారు. అయితే ఏళ్లు గడుస్తున్నా ఇంకా పూర్తిస్థాయిలో ఇళ్లకు భగీరథ నీరు సరఫరా కాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కేవలం 55లక్షల లీటర్లే..

పట్టణంలో 26 వార్డులున్నాయి. 11వేల నల్లా కనెక్షన్లున్నాయి. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం ప్రతిరోజు 80లక్షల లీటర్లను సరఫరా చేయాల్సి ఉండగా.. కేవలం 55లక్షల లీటర్లను మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం డబ్బాలో ఏర్పాటు చేసిన వాటర్ గ్రిడ్ నుంచి జిల్లా అంతటికి భగీరథ నీటి సరఫరా జరుగుతోంది. అయితే గ్రిడ్ ద్వారా అవసరం మేరకు పట్టణానికి నీటిని అందించడం కష్టంగా ఉండడంతో.. పూర్తిస్థాయిలో ఇళ్లకు సరఫరా చేయడం లేదని అధికారులు చెబుతున్నారు.

పొంచి ఉన్న నీటి సమస్య

స్థానికంగా టీచర్స్‌కాలనీ, హన్మాన్‌నగర్, బాలకృష్ణనగర్, అర్బన్‌కాలనీ, వెంకట్రావ్‌పేటకు భగీరథ నీరు సరఫరా కావడం లేదు. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు బోరు నీరే ఆధారం. వేసవిలో భూగర్భజలాలు అడుగంటిపోతే బోర్లు ఎండిపోయి నీటి సమస్య తలెత్తే అవకాశముంది. భగీరథ నీరు సరఫరా జరిగితే ఈ సమస్య ఉండదని, అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

నీటి కొరత లేకుండా చర్యలు

వాటర్ గ్రిడ్ నుంచి అవసరానికి తగ్గట్టుగా నీటి సరఫరా జరగకపోవడంతో పలు కాలనీలకు ఇంకా నల్లాల ద్వారా అందించలేకపోతున్నాం. వేసవిలో ఆయా కాలనీల్లో నీటి సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

– అరుణ్‌కుమార్, ఏఈ

భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచాలి



ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న గుమ్లాపూర్ గ్రామస్తులు

కోరుట్లరూరల్: గుమ్లాపూర్ గ్రామ శివారులోని భూములకు రిజిస్ట్రేషన్ విలువ పెంచాలని ఆ గ్రామ రైతులు కోరుట్ల ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. 63వ నంబరు జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులతో ఆర్డీవో గురువారం సమావేశం నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ.. చుట్టుపక్కల గ్రామాల కంటే గుమ్లాపూర్ గ్రామ శివారులోని భూములకు రిజిస్ట్రేషన్ విలువ తక్కువగా ఉండటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. రైతులు యాదగిరి అశోక్‌రావు, భూసం సతీష్, బలరాం, నాగభూషణం, వెంకటి, శాంత, పెద్దరాజం, సాగర్‌రావు, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన అంతర్గాం నాయకులు

జగిత్యాలఅగ్రికల్చర్: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వగ్రామమైన జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతర్గాం గ్రామ ఉప సర్పంచ్ నోముల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ నాయకులు యెల్లాల గోపాల్ రెడ్డి, చింతలపల్లి శేఖర్‌రెడ్డి, క్యాతం సుభాష్‌రెడ్డి, రోక్కం రవి, సంతోష్‌రెడ్డి, నరేష్‌గౌడ్, అబ్బాయి వినయ్, రాజు, అజిత్, రోహిత్, భూమయ్య, సాయి, లచ్చయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తీపిరెడ్డి బాపురెడ్డి పాల్గొన్నారు.

జగిత్యాల: జగిత్యాల అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 40వ వార్డుకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు విజయలక్ష్మి, గిరినాగభూషణం, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ధర్మపురి రోడ్‌లోని బీఎల్‌ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన పురగిరి క్షత్రియ పెరిక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు.

క్లుప్తంగా

వాటర్ ప్లాంట్ల నిర్వాహకులకు జరిమానా



జరిమానా రశీదు ఇస్తున్న మున్సిపల్ సిబ్బంది

మెట్‌పల్లి: పట్టణంలోని పలు వాటర్ ప్లాంట్లను బుధవారం మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేశారు. ఐఎస్ఐ నిబంధనలు పాటించని ముగ్గురు వ్యాపారులకు రూ.1,500 చొప్పున జరిమానా విధించారు. ప్రతి వ్యాపారి లైసెన్స్ తీసుకోవడంతోపాటు ఐఎస్ఐ నిబంధనలు పాటించాలని సూచించారు. ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం తదితరులున్నారు.

ఉద్యోగంలో బదిలీలు సహజం

ఇబ్రహీంపట్నం: ఉద్యోగంలో బదిలీలు సహజమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్ అన్నారు. గురువారం వర్షకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజేందర్, లక్ష్మి, మురళి, పీడీ కృష్ణప్రసాద్‌ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పొనకంటి వెంకటి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

బుగ్గారం: అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు గణిత సబెక్టుపై అవగాహన కల్పించారు. గణితంలో ఎంతో ముఖ్యమైన చిహ్నం పై ఆకారంలో కూర్చున్న విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు రవిప్రసాద్, లచ్చయ్య, సత్యనారాయణ, అశోక్, రత్నం, జయప్రద, రిమ్లాహసన్, కృష్ణవేణి, పీఈటీ వేణు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పాతదాంరాజుపల్లిలో జీరో కరెంట్ బిల్లు అందజేస్తున్న చిన్నారెడ్డి

మల్లాపూర్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోమ్ముల చిన్నారెడ్డి అన్నారు. గురువారం పాతదాంరాజుపల్లిలో గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు జీరో బిల్లు అందజేశారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోమ్ముల చిన్నచిన్నారెడ్డి, నాయకులు గడ్డం నరేష్, కోత్తూరి బాజన్న, గడ్డం జలపతిరెడ్డి, గోపిడి నరేష్, ద్యావనపల్లి విలాస్, పోలాస సురేష్, రోడ్ల రవి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కమీషన్ నిధుల వివరాలు తెలపాలి



మల్లాపూర్‌లో కొండూరి రవీందర్‌రావుకు వినతి పత్రం అందిస్తున్న గంగరాజం

మల్లాపూర్: మల్లాపూర్ ప్యాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కమీషన్ నిధుల వివరాలను రైతులకు తెలపాలని మాజీ ఎంపీటీసీ మొరపు గంగరాజం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్యాక్స్, కేడీసీసీబీ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ, భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. మల్లాపూర్ సహకార సంఘంలో 2018 నుంచి 2023 వరకు రూ.50లక్షలకు పైగా ధాన్యం కొనుగోలు కమీషన్ వచ్చిందన్నారు.

మార్క్స్ మహా మేధావి

జగిత్యాల: ప్రపంచ మేధావి, కమ్యూనిస్ట్ ప్రణాళిక రూపకర్త కారల్‌మార్క్స్ మహా మేధావి అని సీపీఎం జిల్లా నాయకుడు రమేశ్ అన్నారు. గురువారం కార్యాలయంలో వర్ధంతి నిర్వహించారు. నాయకులు వినోద్, శేఖర్, వెంకటచారి, రఫీ, సులేమాన్, సుజాత పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు, బోర్‌వెల్ ప్రారంభం

రాయికల్: పట్టణంలోని సామూహిక శ్మశాన వాటికలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చొరవతో హైమాస్ట్ లైట్లు, బోర్‌వెల్ మంజూరు చేయగా.. గురువారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు ప్రారంభించారు. కౌన్సిలర్లు మ్యాకల అనురాధ, కల్లెడ సునీత, మహేశ్‌గౌడ్, శ్రీరాముల సువర్ణ, మహేందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, కొయ్యడి మహిపాల్ రెడ్డి, దివాకర్, రాంమూర్తి పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షలు ప్రారంభం



వాల్గొండలో హనుమాన్ స్వాములు

మల్లాపూర్: వాల్గొండలో గురువారం హనుమాన్ దీక్ష పీఠం వ్యవస్థాపకుడు, అర్చకుడు బల్యపెల్లి శశికాంత్‌శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ మాలధారణ కార్యక్రమం ప్రారంభమైంది. 106మంది స్వాముల సమక్షంలో స్వామివారికి అభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మెట్‌పల్లిరూరల్: బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయంలో 345 మంది మండల దీక్ష స్వీకరించారు. ఆలయమంతా అంజన్న నామస్మరణతో మారుమోగింది. అర్చకుడు మాధవాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: 22వ వార్డులోని అభయాంజనేయస్వామి ఆలయంలో 41 రోజుల వరకు నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గురువారం ప్రారంభించారు. అంజన్న దీక్షాపరుల సౌకర్యం కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు టీకుల నరేష్, కౌన్సిలర్లు మాడవేణి నరేష్, గందం గంగాధర్, జిందం లక్ష్మీనారాయణ, ఆడెపు కమల, తిరుమల గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజ నిర్మాణానికి కృషి చేయాలి



ప్రతిజ్ఞ చేస్తున్న తల్లులు, అంగన్వాడీ టీచర్లు

మల్యాల: సంపూర్ణ పోషకాహారంతో శారీరకంగా, మానసికంగా ఎదుగుదలతోపాటు ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి, మల్యాల మండల ప్రత్యేకాధికారి వాణి, ఎంపీపీ మిట్టపల్లి విమల సుదర్శన్, సీడీపీవో నర్సింగరాణి అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ భవనంలో గురువారం పోషణ్ పఖ్వాడా కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార విలువలతో కూడిన తినుబండారాలు, పోషక పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేపట్టారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు, తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. సూపర్‌వైజర్ రాజశ్రీ, హెల్త్ సూపర్‌వైజర్ సునంద, అంగన్‌వాడీ టీచర్లు కళావతి, రాణి, స్వప్న, శిరీష, వసంత, పద్మ, సబిత, కౌసల్య, సుజాత, ఇందిర, సరస్వతి, సంతోషి పాల్గొన్నారు.

జగిత్యాలజోన్: పోషణ్ పఖ్వాడా కార్యక్రమం కింద మార్చి 9 నుంచి 23 వరకు పోషణ్‌భీ–పడాయిభీ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగిత్యాల సీడీపీవో వీరలక్ష్మి చెప్పారు. జగిత్యాల మున్సిపాలిటీ అర్బన్–2 పరిధిలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. 28వ వార్డు కౌన్సిలర్ మేక పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జానకి, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, ఇంద్రజ, లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులు స్పందించాలి



జగిత్యాలజోన్: మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి



సారంగాపూర్: మాట్లాడుతున్న ఎంపీపీ జమున

జగిత్యాలజోన్: సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారులు స్పందించాలని సభ్యులు డిమాండ్ చేశారు. జగిత్యాల అర్బన్ మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ ములాసపు లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలపై స్పందించారు. అధికారులు గ్రామాలకు వెళ్లినప్పుడు గ్రామాల్లోని ప్రజాప్రతినిధులకు సమాచారమివ్వడం లేదని సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. మోతెలో ట్యాంకు నిర్మించినా కనెక్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని, మోతె ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీతోపాటు అదనపు గదులు నిర్మించాలని, డి–57, డి–58 కెనాల్స్‌కు షటర్స్ ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. ఉచిత సిలిండర్, 200 యూనిట్ల కోసం దరఖాస్తులు పెట్టినా.. చాలామంది లబ్ధిదారులకు అందడం లేదని, అధికారులు చొరవ చూపాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మూడు నెలలకోసారి నిర్వహించే సమావేశానికి అధికారులు ఎందుకు హాజరు కావడం లేదని, ఇక నుంచి హాజరు కాకుంటే జిల్లా కలెక్టర్‌కు సమాచారమందిస్తామని అన్నారు. జెడ్పీటీసీ సంగెం మహేశ్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆన్‌లైన్ కాక ఇబ్బందులు

సారంగాపూర్: ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు పూర్తిగా ఆన్‌లైన్ చేయకపోవడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని సభ్యులు ఆరోపించారు. గురువారం ఎంపీపీ కోల జమున అధ్యక్షతన సారంగాపూర్ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. రంగపేట, పోతారం, అర్పపల్లి, రేచపల్లి ఎంపీటీసీ సభ్యులు మాలెపు విమల, జోగినపల్లి సుధాకర్‌రావు, సొల్లు సురేందర్, భూక్య లావణ్యరాథోడ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం గృహావసరాలకు వినియోగించే విద్యుత్‌లో చాలామంది వినియోగదారులకు ఇప్పటికి జీరో బిల్లు అందలేదన్నారు. రూ.500 సిలిండర్‌కు కూడా ఎంపిక కాలేకపోయారని పేర్కొన్నారు. దరఖాస్తులోని వివరాలను పూర్తిగా ఆన్‌లైన్ చేస్తే ఈ సమస్య వచ్చేది కాదన్నారు. ఎంపీడీవో వెంకటేశం మాట్లాడుతూ.. జీరో బిల్లులు రానివారివి, రూ.500 సిలిండర్ విషయంలోనూ సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు పనికి తగిన విధంగా డబ్బులు రావడం లేదని సభ్యులు సభా దృష్టికి తీసుకొచ్చారు. పోతారం గ్రామానికి ఆర్టీసీ బస్సులు రెండు ట్రిప్పులు మాత్రమే వస్తున్నాయని, ట్రిప్పుల సంఖ్యను పెంచాలని ఎంపీటీసీ సుధాకర్‌రావు కోరారు. జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు మరో రెండు తడులు ఇస్తేనే పొలాలు పండుతాయని, దీనిపై ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రస్తుత వేసవి కాలంలో సాగు, తాగునీరుకు ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తహసీల్దార్ రమేష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అల్పాహారం అందించాలి

సారంగాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహారం అందించాలని నిబంధన ఉన్నా.. పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందడం లేదని, దీనిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని బీర్‌పూర్ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గురువారం ఎంపీపీ మసర్తి రమేశ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో తుంగూర్, కొల్వాయి ఎంపీటీసీ సభ్యులు ఆడెపు మల్లీశ్వరి, రంగు లక్ష్మణ్, కొల్వాయి సింగిల్‌విండో చైర్మన్ పొల్సాని నవీన్‌రావు మాట్లాడారు. గ్రామాల్లో తాగు, సాగునీరుకు ఇబ్బంది కలగకుండా అధికారులు దృష్టి సారించాలని సభా దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీడీవో లచ్చాలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం



పెగడపల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

పెగడపల్లి: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల రెడ్డి సంఘం ప్రతినిధులు అన్నారు. మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వం విప్ లక్ష్మణ్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, రమేశ్‌రెడ్డి, బలరామ్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్, పద్మశాలి, యాదవ, రెడ్డి, మేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంపై పట్టణంలోని ఆయా కుల సంఘాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సింగు వెంకటరాములు, తాటిపాముల విశ్వనాథం, జక్కుల స్వామి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై ఇటిక్యాల గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. గంప ఆనందం, చౌడారపు కిరణ్, గంగాధర్ పాల్గొన్నారు.

కథలాపూర్: మండల కేంద్రంలో ఆర్యవైశ్య, గంగపుత్ర, యాదవ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు మైలారపు నరేందర్, ప్రధాన కార్యదర్శి బచ్చు కిషన్, ఆమెట గంగాధర్, మంచాల రాంప్రసాద్, కల్లెడ గంగాధర్, నరేశ్, శ్రీనివాస్, తొట్ల అంజయ్య, కుంభం మహేశ్, పానుగంటి రాజు, కూన అశోక్, తలారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: రాష్ట్ర ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయటంపై పట్టణ ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని వైశ్య భవనంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పట్టణ అధ్యక్షుడు రాజు, మంచాల జగన్, నాయకులు పాల్గొన్నారు.

సారంగాపూర్: వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయమని ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. పెంబట్ల గ్రామంలో బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. మర్యాల రాజన్న, యాసాల మల్లికార్జున్, గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఆర్థికంగా వెనుకబడి ఉన్న రెడ్డి కుటుంబాలకు న్యాయం జరుగుతుందని జిల్లా రెడ్డి సంఘం నాయకుడు నోముల గోపాల్‌రెడ్డి అన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు గుణపాఠం చెప్పాలి

మల్లాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ప్రజలు, రైతులు గుణపాఠం చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాతదాంరాజుపల్లిలోని మార్కండేయ ఆలయ అభివృద్ధికి ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ.3.50లక్షలు మంజూరు కాగా.. గురువారం ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. పద్మశాలి మండల అధ్యక్షుడు అయ్యోరి దశరథం, కొండ మధు, రోడ్ల నరేష్, గజ్జి ఉపేందర్, కలకోట రాజు, సాగర్, గంగాధర్, రాము, వాసం నాగరాజు, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: సిరికొండలో రజక సంఘం, బొమ్మెనలో ముదిరాజ్ సంఘం భవనానికి ఎంపీ బండి సంజయ్‌కుమార్ తన కోటాలో నిధులు మంజూరు చేసినట్లు బీజేపీ నాయకులు గురువారం తెలిపారు. ఒకొక్క సంఘం భవనానికి రూ.3లక్షల చొప్పున కేటాయించారన్నారు.

కోరుట్లరూరల్: వెంకటాపూర్, జోగిన్‌పెల్లి గ్రామాల్లో బోరుబావి, మోటార్ నిర్మాణాలకు రూ.4లక్షలు ఎంపీ నిధులను రాజ్యసభ ఎంపీ బోయిన్‌పెల్లి సంతోష్‌కుమార్ మంజూరు చేశారు. ప్రొసీడింగ్ పత్రాలను గ్రామ ప్రత్యేక అధికారి నాగమణికి ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య గురువారం అందించి పనులను ప్రారంభించారు. దారిశెట్టి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



మల్లాపూర్ ప్రభుత్వ కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

కథలాపూర్: జిల్లాలో ఇంటర్ పరీక్షలు గురువారంతో ముగియడంతో విద్యార్థులు ఆనందంలో మునిగిపోయారు. ఏడాదిపాటు చదివి పరీక్షలు రాయగా.. పరీక్షలు సజావుగా ముగియడంతో విద్యార్థులు విజయం మనదే అంటూ సంతోషం వ్యక్తం చేశారు.

మల్లాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో గురువారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. గత నెల 28 నుంచి మార్చి 14 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు మొత్తం 213 మంది విద్యార్థులకు గాను ముగ్గురు గైర్హాజరయ్యారని, 210 మంది హాజరయినట్లు పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి ఎంఏ కాలిక్, శాఖ అధికారి నర్సయ్య తెలిపారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో ఇంటర్ పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయి. ప్రభుత్వ కళాశాలలో జూనియర్ కళాశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్‌కు చెందిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రాశారు.

నృసింహాలయ వార్షికోత్సవం

బుగ్గారం: గోపులాపూర్‌లోని నరసింహస్వామి ఆలయంలో ద్వాదశ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచే స్వామివారికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలతోపాటు నృసింహ హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 11 గంటల సమయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

అలరించిన ఆటాపాట



ధర్మపురి: విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



మల్యాల: నృత్యం చేస్తున్న విద్యార్థులు

ధర్మపురి: ధర్మపురిలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, జెడ్పీటీసీ బత్తిని అరుణ, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

మల్యాల: తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో గురువారం రాత్రి పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మిట్టపల్లి విమల సుదర్శన్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో చదివితే లక్ష్యం చేరుకుంటారని అన్నారు. ప్రిన్సిపాల్ పత్తెం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు గురువారం నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలు అలరించాయి.

పదోతరగతి విద్యార్థులకు చేయూత

జగిత్యాలజోన్: జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థినీవిద్యార్థులకు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోగల్ల సంధ్యారాణి ఆఫర్ ఇచ్చారు. గురువారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు, సరస్వతి పూజ కార్యక్రమాల నిర్వహణతోపాటు హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. హాజరైన సంధ్యారాణి మాట్లాడుతూ.. 5–6కి.మీ. దూరంలో ఉన్న పరీక్షాకేంద్రానికి వెళ్లేందుకు ఉచితంగా ఆటో సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. ప్రథమ స్థానం పొందినవారికి రూ.5,116 బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం చిలుకమర్రి మురళీమోహనచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన

వెల్గటూర్: చెగ్యాం గ్రామంలో గురువారం జాతీయ ప్రకృతి విపత్తులపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు తహసీల్దార్ శేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రకృతి విపత్తుల నుంచి ఎలా కాపాడుకోవాలో సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్, ఆర్ఐ రాజేశ్వరి తదితరులున్నారు.

క్రీడాకారులకు పతకాలు

జగిత్యాల: కరీంనగర్‌లో నిర్వహించిన స్టేట్ లెవల్ కుంగ్‌ఫూ కరాటే పోటీల్లో జగిత్యాలకు చెందిన క్రీడాకారులు మణిదీప్, అన్విత, గౌతమ్‌తేజ, సిద్ధార్థ సిల్వర్ మెడల్ సాధించారు.

బ్యాగుల అందజేత

రాయికల్: కుమ్మరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సహకారంతో మంజూరైన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. నాయకులు ఉడుత రవీందర్, పారిపల్లి శ్రీనివాస్, పంచతి నరేశ్, శేఖర్, రాజు, రాంసురేశ్ పాల్గొన్నారు.